PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 220 | పేజీలు : 8 | వెల రూ.5 | గురువారం 03.09.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్

Published From Rangareddy
Circulated to All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
94940 54338

WANTED REPORTERS

## రేవంత్‌రెడ్డిపై

# తిరుగుబాటు బావుటా!

- నాపై కాదు ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ వ్యాఖ్యల కలకలం

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర కలకలం రేగింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయ్యేందుకు ఢిల్లీకి చేరుకుని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన అనంతరం విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారంపై ఆమె అత్యంత ఘాటుగా స్పందించారు.



ప్రభాత సూర్యుడు – ప్రత్యేక ప్రతినిధి, ఢిల్లీ

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర కలకలం రేగింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయ్యేందుకు ఢిల్లీకి చేరుకుని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన అనంతరం విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారంపై ఆమె అత్యంత ఘాటుగా స్పందించారు.

**"నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి"**

నాపై ఎలాంటి చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి" అని కొండా సురేఖ డిమాండ్ చేశారు. పదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉ ంటానని రేవంత్ రెడ్డి బహిరంగంగా చెప్పుకుంటున్నారని, అది పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన కిందికి రాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వైఖరి పట్ల కేబినెట్ మంత్రులు, అనేకమంది సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె గుప్పుమన్నారు.

**అవినీతి ఆరోపణలపై నిలదీత – బీసీలకు ఒక న్యాయం.. ఇతరులకు ఒకటా?**

మంత్రివర్గంలో ఇతర సహచరులపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ కొండా సురేఖ తీవ్ర విమర్శలు గుప్పించారు. "మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబంపై, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భార్య కమీషన్ల వ్యవహారంపై ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. మరి వాటిపై ఎందుకు మాట్లాడటం లేదు? రెడ్డి సామాజికవర్గానికి చెందిన పలువురు నేతలు ఇష్టానుసారంగా మాట్లాడినా చర్యలు ఉండవు గానీ, ఒక బీసీ మహిళా మంత్రిపైనే చర్యలు తీసుకుంటారా? బీసీలకు ఒక న్యాయం, ఇతర వర్గాలకు మరొక న్యాయమా?" అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**"నా కూతురిని రేవంత్ రెచ్చగొట్టాడు.. రాజీనామా చేసేది లేదు**

"తన కుమార్తె చేసిన వ్యాఖ్యల వివాదంపై స్పందిస్తూ.. "నా కూతురిని రేవంత్ రెడ్డి స్వయంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె అలా మాట్లాడింది. నా కుమార్తెకు వివాహమైంది.. ఆమె స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం, నాకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ తప్పే. నాపై ప్రెస్ మీట్ పెట్టిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు.. వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి నాకు నోటీసులు ఇస్తారా?" అని ప్రశ్నించారు. అంతేకాకుండా, "నేను ఏఐసీసీ సభ్యురాలిని. నన్ను ఏమైనా చేయాలంటే ఒక్క ఏఐసీసీ మాత్రమే చేయగలదు. అధిష్ఠానం నన్ను రాజీనామా చేయమని అడగలేదు. ఒకవేళ రేవంత్ రెడ్డి పెడుతున్న ఒత్తిళ్లకు తలొగ్గి అధిష్ఠానం బర్తరఫ్ చేస్తే చేసుకోనివ్వండి, కానీ నేను మాత్రం స్వయంగా రాజీనామా చేసే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు.

**సామాజిక సమీకరణాలు.. నిజాయితీ నినాదం**

తాను మున్నూరు కాపు, పద్మశాలి కులాల కలయికతో కూడిన కుటుంబానికి చెందిన బీసీ మహిళనని, తెలంగాణలో తమ సామాజికవర్గం ఓట్లు 16 శాతం ఉన్నాయని సురేఖ గుర్తుచేశారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా తన శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని, తెలంగాణ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో సహా అగ్రనాయకత్వానికి జరిగిందంతా వివరించానని చెప్పారు. "పక్క రాష్ట్రమైన కర్ణాటక కాంగ్రెస్ కేబినెట్‌లో ఒక్క మహిళా ఎమ్మెల్యేకి కూడా చోటులేదనే రగడ నడుస్తున్న వేళ, ఇక్కడ ఒక సమర్థురాలైన బీసీ మహిళా మంత్రిని అనవసరంగా టార్గెట్ చేయడం సరికాదని అధిష్ఠానం యోచించాలి" అని సూచించారు. ఢిల్లీ వేదికగా కొండా సురేఖ చేసిన ఈ బాంబు లాంటి వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌తో పాటు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనానికి దారితీశాయి. హైకమాండ్ ఏ రకమైన నిర్ణయం తీసుకుంటుందోనని అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## నేను సీఎం అయ్యే టైమ్ వస్తే

# బ్రహ్మ దేవుడు కూడా ఆపలేడు





## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించను.. !

ప్రభాత సూర్యుడు – నల్గొండ

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో నిర్వహించిన కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయంలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకుల పెత్తనాన్ని, పార్టీని కబ్జా చేసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.

"మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే వెళ్లగొడతామంటే ఊరుకోం"

పార్టీలోకి కొత్తగా వచ్చిన నాయకులు అసలైన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను తొక్కిపారేయాలని చూస్తున్నారని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇతర పార్టీల నాయకులను తీసుకోవడం మంచిదే, కానీ మా ఇంట్లోకి, పార్టీలోకి వచ్చి మమ్మల్నే వెళ్లగొడతాము అంటే చూస్తూ ఊరుకోము. రాజగోపాల్ రెడ్డి బతికి ఉండగా కాంగ్రెస్ పార్టీని ఎవరూ కబ్జా చేయలేరు. సుదీర్ఘకాలంగా పార్టీని నమ్ముకున్న నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు, వారికి నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు.

"సీఎం అనడంపై స్పందన.. ఆ సమయం వస్తే బ్రహ్మ దేవుడైనా ఆపలేడు"

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు, అభిమానులు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేయగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నన్ను అందరూ సీఎం అంటున్నారు. ఒకవేళ నేను సీఎం అయ్యే సమయం గనక వస్తే, దేవుడి దయతో దక్కే ఆ పదవిని బ్రహ్మ దేవుడు కూడా ఆపలేడు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి మళ్లీ వైఎస్సార్ తరహా ప్రజాసంక్షేమ పాలన (రాజన్న రాజ్యం) తీసుకొస్తాం" అని వ్యాఖ్యానించారు.

వైఎస్సార్ స్ఫూర్తితోనే రాజకీయం

తాము వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిజమైన శిష్యులమని, ఆయన అందించిన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో వైఎస్సార్‌కు ఇప్పటికీ లక్షలాది మంది అభిమానులు ఉన్నారని, ఆయన ఆశయ సాధన కోసమే పనిచేస్తానని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎంత బెదిరించాలని చూసినా భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

## తెలంగాణ వ్యాప్తంగా రణభేరి

### కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ తిరుగుబాటు





ప్రభాత సూర్యుడు – ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నాయకులు హరీష్ రావు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు వినూత్న రీతిలో నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన పథకాల బకాయిలను వివరిస్తూ ప్రజలకు "కాంగ్రెస్ బాకీ కార్డుల" పంపిణీ చేయడంతో పాటు 420 అడుగుల భారీ ఫ్లెక్సీలతో ప్రదర్శనలు చేపట్టారు.

**జిల్లాల్లో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలు, భారీ ర్యాలీలు**

మేడ్చల్ – మల్కాజ్‌గిరి (మేడిపల్లి, బొడుప్పల్, ఘట్‌కేసర్): మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేడ్చల్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మేడిపల్లి, బొడుప్పల్ ప్రాంతాల్లో రోడ్లపైకి వచ్చి విఫల పాలనపై తీవ్రస్థాయిలో హంగామా చేశారు. మేడ్చల్ డివిజన్ మార్కెట్ రోడ్డులో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో 100 మీటర్ల ఫ్లెక్సీతో నిరసన ర్యాలీ నిర్వహించారు.

**కంటోన్మెంట్ నియోజకవర్గం:** బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ధర్నాలు చేశారు.

**గజ్వేల్ పట్టణం:** నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రావాల్సిన సంక్షేమ బకాయిలపై వినూత్నంగా "కాంగ్రెస్ బాకీ కార్డుల" పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

**సూర్యాపేట , సిరిసిల్ల:** కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ఎండగడుతూ సూర్యాపేట, సిరిసిల్లతో పాటు భువనగిరి, బెల్లంపల్లి తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు 420 అడుగుల సుదీర్ఘమైన భారీ ఫ్లెక్సీలతో ప్రదర్శనగా నిరసన ర్యాలీలు చేపట్టారు.

**ఇబ్రహీంపట్నం (సాగర్ హైవే):** బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వద్ద సాగర్ హైవేపై రవాణాను స్తంభింపజేస్తూ భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్టేషన్ ఘనపూర్: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో రణభేరి నిర్వహించి, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై మండిపడ్డారు.

**రూ. 4.5 లక్షల కోట్ల అప్పు.. కొత్తగా కట్టిందేమీ లేదు: కేటీఆర్ మండిపాటు**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై ప్రత్యేక ఛార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. గత 1000 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4.5 లక్షల కోట్ల అప్పులు తెచ్చిందని, కానీ రాష్ట్రంలో ఒక్క కొత్త ఇటుక పెట్టలేదు, కనీసం ఒక్క చెక్ డ్యామ్ కూడా నిర్మించలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులనే మళ్లీ రిబ్బన్ కటింగ్‌లు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలు అమలు కాక రైతులు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది.



